

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 09 నవంబర్ 2023 పేజీలు : 04


# సిఎంపై అభిమానమే ఈ అశేషజనవాహిని

## - సక్సెస్‌కు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అభిమానమే మంగళవారం జరిగిన రైతుభరోసా సదస్సుకు అశేష జనసమూహానికి కారణమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడా, ఎప్పుడూ జరుగని రీతిలో ఈ అశేషజనవాహిని సిఎం సభకు తరలిరావడం విశేషమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీల నేతలకు, విచ్చేసిన జనసమూహానికి మౌళిక సదుపాయాలు కల్పించిన అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వంలో ఓ విప్లవాత్మకమైన మార్పుతో అన్ని వర్గాల వారికి పార్టీలకు అతీతంగా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైనవారందరికీ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి విభిన్నంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుండడంతోనే స్వచ్ఛంధంగాజనం ఈ సభకు తరలివచ్చి విజయవంతం గావించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల లబ్ధిపొందిన వారి ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష అన్నారు. గతటిడిపిప్రభుత్వ హయాంలో చంద్రబాబు ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని, నేడు వై.ఎస్.జగన్ అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారన్నారు. టిడిపి నేత పల్లెరఘునాథ్‌రెడ్డి 10 సంవత్సరాలపాటు మంత్రిగా ఎమ్మెల్యేగా ఉండి ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్ర నేత చంద్రబాబు,నియోజకవర్గ నేత పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రచార ఆర్భాటాలే తప్ప వారు చేసిన అభివృద్ధి, సంక్షేమాలు శూన్యమన్నారు. చంద్రబాబు హయాంలో 5 సంవత్సరాలలో 34 వేలఉద్యోగాలు భర్తీచేస్తే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి హయాంలో 4.93 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, అందులో 2,13,622 మంది పర్మినెంట్ ఉద్యోగస్తులన్నారు. 2.5 లక్షల ఎంఎస్ఎంఇలను స్థాపించి 16.5 లక్షల మందికి ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. 9వ తేది నుండి ఎపికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి? అన్న ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, ఎంపిపిలు రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ,మండల కన్వీనర్లు నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, రంగారెడ్డి, పార్టీ నేతలు గోవర్దన్ రెడ్డి, సూర్యగౌడ్, నారాయణ రెడ్డి, సాయిగీత, మాధవ రెడ్డిలతో పాటు ఆరు మండలాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అగాధం...కాలవ





ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి కాలవ, హెచ్.సిద్దాపురంలో పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి కాలవ

**డి.హిరేహాళ్ నవంబరు 8 ప్రభాతవార్త** జగన్‌మోహన్‌రెడ్డి పాలన వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని దీంతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పెద్ద అగాదం ఏర్పాడిందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఆయన బుధవారం డి.హిరేహాళ్ మండలం హెచ్.సిద్దాపురం, మలపనగుడి గ్రామాల్లో తెదేపా మండల కన్వీనర్ యు.హనుమంతరెడ్డి, మాజీ ఎంపీపీ ఎన్.పుష్పావతి పార్టీ శ్రేణులతో కలసి పర్యటించి బాబుషూరిటి -భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమంలో బాగ్గంగా ఇటింటికి తిరిగి ప్రజలకు ఆరు పథకాలు గురించి వివరించారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నాయకత్వ రాష్ట్రానికి ఎంత అవసరం ఆయన సి.ఎం. కావడం వల్ల వ్యవస్థలు గాడిలో పడుతాయని ప్రజా సంబంధాలు మెరుగు పడుతాయని సూపర్‌సిక్స్ పథకాలద్వార ప్రజలు, రైతులు, నిరుద్యోగుల అభివృద్ధికి ప్రజలకు వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంతో మహిళల నుండి తమకు మంచి సానుకూలత లభిస్తోందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయం వేళ్ళే పరిస్తితి లేదని ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్ళి ప్రజలను పలుకరించడంలో విఫలమయ్యారని తమ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంతో ప్రజల మధ్యకెళ్ళి వారి బాగగోగులు విచారించేవారమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు గంగాధర, మొండి మల్లికార్జు, మాజీ కన్వీనర్లు రాజశేఖర్, మాకాసి వవెంకటేశులు, మాజీ ఎంపీటీసీ వెంటేశులు, తెదేపా నాయకులు నారాయణస్వామి,కల్యంతిప్పేస్వామి, హేమారెడ్డి, తిప్పేస్వామి, రాజ,మారెన్న, నరసింగ్‌నాయక్, గవిసిద్దనాయక్, దురగయ్య, మల్లికార్జునరెడ్డి, మల్లికార్జునగౌడా,శంకరప్ప,తిమ్మయ్య, బొజ్జయ్య, బించే బసప్ప, సోమనగౌడ్, తాయప్ప, బీబీఆర్, రాజు, రమి, నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల్లోనూ

# డిజిటల్ విద్యా కుసుమాలు

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 8 ప్రభాతవార్త** విభిన్న ప్రతిభావంతుల్లోనూ డిజిటల్ విద్యా కుసుమాలు విరబూయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆకాంక్షించారు. బుధవారం అనంతపురంలోని పంగల్‌రోడ్డులో వున్న ఆర్డీటి ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్‌లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ట్యాబ్‌లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో పాటు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా ట్యాబ్‌లను ఉపయోగించాలని సూచించారు. ట్యాబ్‌లను అందించడంతో పాటు వారికి వాటి వినియోగంపై కూడా ప్రత్యేక శిక్షణ



ట్యాబ్ అందచేస్తున్న కలెక్టర్

అందించడం జరుగుతోందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు కూడా మంచి నాలెడ్జ పెంపొందించుకునేలా ట్యాబ్‌లను రూపకల్పన చేయడం జరిగిందని, మరొకరిపై ఆధారపడకుండా వారే సొంతంగా ఏదైనా నేర్చుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు వుండేలా సమగ్ర శిక్ష ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని, ఇందుకు ఆర్డీటి, ఇతర స్వచ్ఛంధ సంస్థలు సహకారం అందిస్తున్నాయన్నారు. అంగవైకల్యం ఉందని ఎక్కడా బాధపడకుండా మనోధైర్యంతో వుండాలని, ఉజ్వల భవిష్యత్తు వారికి వుండేలా ఆ భగవంతుడు చల్లని ఆశీస్సులు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో అప్‌లోడ్ చేసిన 187 ట్యాబ్‌లను జిల్లా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ట్యాబ్‌ల వినియోగంపై విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ నాగరాజ్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, సిఎంఒ గోపాల్, ఐఇడి కో ఆర్డినేటర్ శమ, ఆర్డీటి ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్..!

- 10న హెచ్‌ఎల్‌సీకు నీరు నిలిచిపోయినా మరో వారం కొనసాగనున్న పంపింగ్
- మూడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నిండినా మార్చి వరకే సరిపోనున్న నీరు
- మార్చి నుండి తీవ్ర నీటి ఎద్దడిను ఎదుర్కోనున్న ఉరవకొండ పట్టణ ప్రజలు





ట్యాంకులోకి నీరు చేరుతున్న దృశ్యం , నీటి పంపింగ్‌కు ఏర్పాటు చేసిన ప్రత్యేక పైపులు

**ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త** ఉరవకొండ పట్టణంలోపాటు చుట్టుప్రక్కల మరో 7 గ్రామాలకు తాగునీటిని అందించే నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ లక్ష్యానికి చేరువైంది. ఈనెల 10 నుంచి తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా నిలిచిపోనున్న క్రమంలో నింబగల్లు గ్రామంవద్ద కాలువ నుండి సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన 3 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటి పంపింగ్ ప్రజాప్రతినిధుల ప్రత్యేక చొరవతో అధికారులు, స్కీమ్ కాంట్రాక్టర్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన ఫలితంగా కొంతలో కొంత ఊరట లభించిందని చెప్పాలి. స్కీమ్‌లో మూడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు ఉండగా అందులో మొదటి పెద్ద ట్యాంకు నీటి నిలువ సామర్థ్యం 13 అడుగులు కాగా బుధవారం నాటిని 11 అడుగుల మేర నీరు కనిపిస్తుండగా, రాయంపల్లి ట్యాంకు నీటి నిలువ సామర్థ్యం 4 మీటర్లకుగాను 1.5 మీటర్లు, 3వ బండ్ల ట్యాంకు నీటి నిలువ సామర్థ్యం 6 మీటర్లకుగాను 5.5 మీటర్ల నీరు కనిపిస్తోంది. కాలువకు మరో రెండు రోజుల్లో నీరు ఆగిపోనుండగా కాలువలో బండ్ వేసుకొని నిరంతరాయంగా నీటిని పంపింగ్ చేసుకొని ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుకుంటామని అధికారులు చెబుతున్నారు. అయితే మూడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు పూర్తిగా నిండినా ఆ నీటిని పొదుపుగా వాడుకుంటే వచ్చే ఏడాది మార్చి వరకు మాత్రమే సరిపోతోందని తెలుస్తోంది. ఆపై మరో మూడు, నాలుగు నెలలు పట్టణ ప్రజలు తాగునీటి కోసం అష్టకష్టాలు పడక తప్పదని తెలుస్తోంది. సాధారణంగా హెచ్‌ఎల్‌సీకు ఫిబ్రవరి వరకు నీటి సరఫరా జరుగుతూ వస్తుండగా ఈ ఏడాది వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో జిల్లాకు రావాల్సిన నీటి వాటను టీబీ బోర్డు అధికారులు తగ్గించిన విషయం తెలిసిందే. ఈ లెక్కన కాలువకు 4 నెలల ముందే నీరు ఆగిపోతుండటంతో వచ్చే ఏబాది ప్రజలకు తీవ్రమైన తాగునీటి కష్టాలు తప్పవని తెలుస్తోంది. 50వేల వరకు జనాభావున్న ఉరవకొండ పట్టణంలో ఇప్పటికే 10 నుండి 12 రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుండగా రాబోవు రోజుల్లో నీటిని పొదుపుగా వాడుకునే క్రమంలో 20 రోజులకు ఒకసారి నీటి సరఫరా జరిగినా ఆశ్చర్యపోనవసరం లేదని స్పష్టమౌతోంది. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు మార్చి వరకే సరిపోతే మళ్లీ హెచ్‌ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా అయ్యేంత వరకు ప్రజలకు తాగునీటి ఎలా సరఫరా చేస్తారన్నది ప్రశ్నగానే మిగులుతోంది.

**సీఆర్‌ఎఫ్ కింద 5 బోర్ల ఏర్పాటుకు ప్రతిపాదించాం:**

వచ్చే వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనడానికిగాను పట్టణంలో 5 బోర్లు ఏర్పాటు చేయడానికి సీఆర్‌ఎఫ్ (క్యుమిలేటివ్ రిలీఫ్ ఫండ్) కింద పై అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదా 'ప్రభాతవార్త'కు తెలిపారు. అంతేకాకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, పట్టణంలోని సిస్టమ్ ట్యాంకులను సమర్థవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రస్తుతం హెచ్‌ఎల్‌సీ నుండి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు 370 సామర్థ్యంగల మోటార్లతో నీటి పంపింగ్ నిరంతరాయంగా కొనసాగుతోందని ఏఈ వివరించారు.

# టీచర్ సస్పెన్షన్



భాను ప్రకాష్‌నాయక్

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లైబ్రేరియన్ భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సెంట్రల్ స్కూల్‌లో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుపై పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ విచారణలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్ధించిన తీరు నిజమే.. నిర్ధారించిన తర్వాత ఉన్నతాధికారులు భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

# జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్తాం

## - రానున్న ఎన్నికల్లో 175 స్థానాలు గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

## - నేటి నుంచి జగనే ఎందుకు రాష్టానికి కావాలి కార్యక్రమం - వైసీపీ ముఖ్య నేతల వెల్లడి






విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ముఖ్య నేతలు

**అనంతపురం సిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో చేసిన మంచిని ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు గెలుపే లక్ష్యంగా పని చేద్దామని వైసీపీ ముఖ్య నేతలు పిలుపునిచ్చారు. జిల్లా వైకాపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర విప్ కాపు రామచంద్రారెడ్డి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన కొనసాగుతోందన్నారు. బడుగు బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయి అంటే అది ఒక్క జగనన్న పాలనలో మాత్రమే సాధ్యమైందన్నారు. కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హత ప్రామాణికంగా సచివాలయ వ్యవస్థ ద్వారా వార్డు వాలెంటీర్లతో ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత దేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందన్నారను. ప్రజలకు ఏదైనా మేలు జరిగిందా అంటే నాడు ది వంగత నేత వైఎస ఆర్ పాలనలోనూ నేడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యమైందన్నారు. గత ఐదేళ్ల టీడీపీ పాలనలో చూస్తే అధికారంలోకి వచ్చిన 600 హామీలను అధికారంలోకి రాగానే మాఫీ చేసిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను కరోనా వంటి విపత్తు ఎదురైనా 98.5 శాతం హామీలను అమలు చేసి విశ్వసనీయతకు నిదర్శనంగా నిలిచారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు తోడుగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. నేడు ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుండటం, మ నమంతా గర్వించ దగ్గ విషయమన్నారు. మీకు మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండని చెప్పుకునే ఏకైక దమ్ము వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందన్నారు. ప్రజలందరికీ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి జరగనున్న వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# తుంగభద్రకు సింగటాలూరు లిఫ్ట్ నుంచి 5 వేల క్యూసెక్కుల నీరు విడుదల

## - ఎగువన కురుస్తున్న వర్షాలతో రైతన్నల హర్షం..... టీబీ డ్యాంకు మళ్లీ ప్రారంభమైన ఇన్‌ఫ్లో



తుంగభద్ర నదిలో ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా జలాశయానికి వరద ప్రవాహ దృశ్యం

**బళ్లారి, నవంబర్08, ప్రభాతవార్త;** తుంగభద్ర జలాశయం ఎగువన మలినాడు ప్రాంతంలో వర్షాలు కురు స్తుండడంతో నదీ తీర ప్రాంతం జలకళ సంతక రించుకుంది. రెండు నెలలుగా టీబీ డ్యాంకు మైనస్ ఇన్‌ఫ్లో ఉండడంతో డ్యాంలో నీటిమట్టం గణనీయంగా తగ్గడంతో హెచ్‌ఎల్‌సీ, ఎల్లెల్సీ కాలువల కింద లక్షలాది ఆయకట్టు ఎకరాల్లో రైతులు వేసుకున్న పంటల కు సాగునీరు అందడం క్లిష్టంగా మారింది. కాలువలకు నీటి సరఫరా కూడా బంద్ చేసేందుకు తుంగభద్ర బోర్డు మండలి నిర్ణయించడంతో రైతులు మరింత కుంగిపోయారు. ఈ నేపథ్యంలో నీటి సరఫరా కొనసాగించాలని కొన్ని రోజులుగా రైతులు అంచలంచలుగా పోరాటం చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరుగుతున్నది. అయితే వరుణదేవుడు కరుణించడంతో తుంగభద్ర జలాశ యానికి వరదనీటి ఇన్‌ఫ్లో ప్రారంభమయ్యింది. టీబీ డ్యాంకు ఎగువన గల సింగటాలూరు ఎత్తిపోతల జలాశయం నుంచి బుధవారం ఉదయం 6 గంటలకు 5,365 క్యూసెక్కుల నీటిని నదికి వదిలారు. దీంతో రైతాంగం ఊపిరి పీల్చుకుంది. మలినాడు ప్రాంతంలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వరదనీరు రాక ప్రారంభమయ్యింది. దీంతో సింగటాలూరు జలాశయం భర్తీ కాగా, నేడు ఉదయం తుంగభద్ర నదికి నీటిని విడుదల చేసినట్లు తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు జి.పురుషోత్తంగౌడ తెలిపారు. శివమొగ్గ, చిక్కమంగళూరు, కావేరి, దావణగేరె తదితర చోట్ల బుధవారం కూడా వర్షం కురుస్తున్నట్లు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో మరింత ఇన్‌ఫ్లో తుంగభద్ర జలాశయానికి వచ్చే అవకాశం ఉన్నదన్నారు. హెచ్‌ఎల్‌సీ, ఎల్లెల్సీ కాలువల కింద రైతులు వేసుకున్న పంటలకు ఈనెలాఖరి వరకు నీటి సరఫరా కొనసాగించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కన్న కూతురునే కడతేర్చారు



కోమలి (ఫైల్‌ఫొటో)

**అనంతపురం క్రైం నవంబరు 8, ప్రభాతవార్త** కుమార్తె పెళ్లి విషయంలో గొడవపడిన కుటుంబ సభ్యులు కన్న కూతురినే కడతేర్చిన సంఘటన గార్లదిన్నె మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన ఎర్రితాత, అంజినమ్మలు భార్యాభర్తలు. వీరికి కుమార్తె కోమలి (17) ఉంది. ఈ మధ్యకాలంలో సంబంధాలు చూస్తున్నారు. పెళ్లి చేసుకోవాలని ఆమెకు చెప్పగా, నాకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని చెబుతూ వస్తోంది. తాను ఒక యువకుడిని ప్రేమించానని, అతన్నే పెళ్లి చేసుకుంటానని చెప్పింది. ఈ విషయమై కొన్ని రోజులుగా ఇంట్లో తరుచూ గొడవపడుతున్నారు. మూడు రోజుల కింద ఆ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మంగళవారం తల్లి అంజినమ్మ, కుటుంబ సభ్యులు చున్నీతో మెడకు బిగించి కోమలిని హత్య చేశారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులే పోలీసు స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇచ్చి లొంగిపోయారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ శివారెడ్డి, సిఐ అస్రాల్‌బాషా, ఇన్‌ఛార్జి ఎస్ఐ రాజశేఖరరెడ్డిలు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

02ATP27_02ATP27.qxd 08-11-2023 PM 10:38 Page 1



# భారీగా అక్రమ కనెక్షన్లు..!

**-మున్సిపల్ ఆదాయానికి గండి -పట్టించుకోని అధికారులు, సిబ్బంది**

**హిందూపురం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**




హిందూపురం మున్సిపాలిటీలో అక్రమ నీటి కుళాయిలు భారీగా వున్నాయి. మున్సిపాలిటీ వ్యాప్తంగా వేలల్లో అనధికార కుళాయిలు వున్నాయి అంటే మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ, సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యం ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చు. హిందూపురం మున్సిపాలిటీ వ్యాప్తంగా వేలల్లో వెలసిన అక్రమ కుళాయిల ద్వారా ఏటా మున్సిపల్ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. సంబంధిత సచివాలయం సిబ్బంది రోజు వీధుల్లో తిరుగుతున్నా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వార్డుల్లో అక్రమ కుళాయిలన్నీ సంబంధిత సచివాలయం సిబ్బందికి తెలియకుండా తీసుకున్నవి కావన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ, సక్రమ కుళాయిల మంజూరులో సంబంధిత సచివాలయం సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు కూడా విమర్శలు జోరుగా వున్నాయి. మరికొన్ని చోట్ల అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వున్నాయి. పలు వార్డుల్లో మున్సిపల్ అధికారుల కళ్లు గప్పి సచివాలయం సిబ్బంది అండతో కనెక్షన్ వేసేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ ఇటీవల కొన్ని వెలుగులోకి వచ్చాయి. ఇదిలా వుండగా మరికొందరు ఒక కనెక్షన్ రుసుము చెల్లించి అనధికారికంగా మరొక కుళాయిని ఏర్పాటు చేసుకున్నారు. వాస్తవానికి సచివాలయం సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ కుళాయిలు తొలగించడం లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం చేయాలి. కానీ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే వున్న కనెక్షన్లకు సమృద్ధిగా మంచినీరు సరఫరా అందడం లేదు. ఇక అనధికార కనెక్షన్లు అధికమైతే మంచినీటికి మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించి అక్రమ కనెక్షన్లను గుర్తించి వాటికి డిపాజిట్ చెల్లించేలా చర్యలు తీసుకుంటే మున్సిపాలిటీకి మరింత ఆదాయం చేకూరుతుంది.

# కబ్జా నుండి స్థలాన్ని కాపాడండి

**హిందూపురం, నవంబర్ 8 ప్రభాతవార్త**



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న రోషన్‌అలీ

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని జెవిస్ట్రీట్‌లో గల ఫకృద్ధిన్ అనే వ్యక్తికి చెందిన సదరు స్థలాన్ని సాదిక్ అనే వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని కబ్జాదారుడి నుండి స్థలాన్ని కాపాడాలని కౌన్సిలర్ రోషన్ వలి బుధవారం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. సదరు స్థలం వివాదం ఇప్పటికే కోర్టులో వుందని కోర్టు ఆదేశాలు దిక్కరిస్తూ ఫకృద్ధిన్‌కు చెందిన స్థలంతో పాటు మున్సిపాలిటీ స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇదే విషయం గతంలో మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లగా కమీషనర్ ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు.

# వేణురెడ్డిని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**హిందూపురం, నవంబర్ 8 ప్రభాతవార్త**



వేణురెడ్డితో ఎంఆర్‌పిఎస్ నాయకులు

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డిని బుధ వారం హిందూపురం పట్టణానికి చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకు లు పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 11న హైదరాబాద్‌లో జరుగు మాదిగల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణమాదిగ తలపెట్టిన బహిరంగసభకు హిందూపురం నుండి వెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని వారు వేణురెడ్డిని కోరగా వేణురెడ్డి స్పందిస్తూ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, సిఎన్‌పి నాగరాజు, శ్రీరాములు, ఆనంద్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కనకదాసు విగ్రహం వితరణ

**హిందూపురం, నవంబర్ 8 ప్రభాతవార్త**



కార్యక్రమంలో చలపతి, తదితరులు

పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం మిట్టపల్లి గ్రామంలో జరిగే కనకదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బిజెపి నాయకులు చలపతి గ్రామస్తులకు ఐదు అడుగుల కనకదాసు విగ్రహాన్ని అందచేశారు. కర్నూల్ జిల్లా ఆళ్లగడ్డ నుండి ప్రత్యేకంగా తెప్పించిన విగ్రహం బుధవారం గ్రామానికి చేరుకోవడంతో చలపతి ఆధ్వర్యంలో గ్రామస్తులు, తదతరులు మేళతాళాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో చంద్ర, అఖిల్, ఈశ్వరప్ప, నాగరాజు, కురుబ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేగంగా పనులు పూర్తి చేయండి



పనులను పరిశీలిస్తున్న వేణురెడ్డి, కమీషనర్ ప్రమోద్‌కుమార్

**హిందూపురం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**

పట్టణంలోని రైల్వేరోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు వైసిపి నాయ కులు వేణురెడ్డి సూచించారు. బుధవారం రైల్వేరోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు పార్వతి నాగరాజు, ఆసిఫ్, రామచంద్ర, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

**లేపాక్షి, నవంబర్ 8 ప్రభాతవార్త**



వాల్మీకి విగ్రహానికి పూజలు చేసిన దృశ్యం



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి, వైసిపి నాయకులు

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో బుధవారం వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వాల్మీకి చిత్ర పటాన్ని గ్రామంలో ఊరేగించారు. మహిళలు, యువతులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రపంచానికి రామాయణం మహాగ్రంథాన్ని అందించిన వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని చాటి చెప్పడం మన ధర్మమన్నారు. అంతేకాకుండా వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే విషయం మాత్రం హామీలకే పరిమితమైందన్నారు. ఇతర రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్‌టి జాబితాలోనే వున్నారని పలువురు పేర్కొన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఎన్నికల సమయంలో మాత్రమే వాల్మీకులు గుర్తుకొస్తారన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తామని హామీలు ఇచ్చి తమను మభ్యపెడుతున్నారని పలువురు వాల్మీకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, టిడిపి నేత అంబికా లక్ష్మీనారాయణ, లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు సిరివరం కిష్టప్ప, డిఇ రమేష్‌కుమార్, శ్రీరామిరెడ్డి, అధిక సంఖ్యలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కంబదూరు,నవంబర్ 8,ప్రభాతవార్త:**



పంట పోలాలను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని గొల్లపల్లి. అండేపల్లి గ్రామా ల్లో రైతులు సాగు చేసిన మొక్క జొన్న, ఆముదం పలు రకాల పంట లను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ పరిశీలించారు.అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం పంట పరిస్థితి ఏ విధంగా ఉంది కరువు పరిస్థితుల్లో పంటల దిగుబడిల గూర్చి అడిగి తెలుసుకున్నారు.కంబదూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో కేంద్రం నుంచి వచ్చే బృందానికి వివరాలు తెలపడం కోసం మండలంలో పలు పంటలను పరిశీలిస్తున్నట్లు ఆమె మీడియాకు తెలిపారు.ఆమె వెంట కళ్యాణదుర్గం అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ఎల్లప్ప,కంబదూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జాఫర్,ఆర్‌బికే సిబ్బంది రైతులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన సర్వ సభ్య సమావేశం

**బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త**




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం భవనములో మండల అధ్యక్షులు కంభం చంద్ర శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు కంభం చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు వెంకటేష్ నాయక్, సునందమ్మ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ దాసానాయక్, ఈఓ పియర్‌డి వెంకట నారాయుడు, మండల పరిధిలోని సంబంధిత శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు, ప్రాదేశిక సభ్యులో హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖలకు చెందిన అధికారులు సమాధానాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మండల పరిధిలోని గ్రామలలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు ఎంపిఓ దాస నాయక్ సూచించారు. మొత్తం మీద సమావేశం ప్రశాంతంగా ముగిసింది.

# వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు మృతి

**బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ముప్పలకుంట గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి సీనియర్ నాయకుడు, రిటైర్డ్ పోస్ట్ మ్యాన్ యర్రగుడి చాపిరయ్య(99) బుధవారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బ్రహ్మసముద్రం మండల ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్‌నాయక్, పిల్లలపల్లి సర్పంచు తలారి గోవిందప్ప, వైఎస్ ఆర్‌సిపి నాయకులు హనుమంతరెడ్డి తదితరులు ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు.

# పిఎం కిసాన్ ఎన్‌పిసిఐ లింకేజ్ చేపించాలి

## - ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ

**బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఉద్యాన అధికారి ఎం.కృష్ణతేజ

పిఎం కిసాన్ ఎన్‌పిసిఐ లింకేజ్ చేపించాలని, రైతులకు ఆర్‌బికె లో అందుబాటులో ఉన్న ఎరువులను తెలియజేయాలని పత్తి, కొర్ర, రాగి, జొన్న పంట కొనుగోలు చేయుదలచిన రైతులు రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేపించుకోవాల్సిందిగా కోరడమైంది. ఖరీఫ్‌లో పంట నమోదు చేసి రైతులకు రసీదు ఇవ్వాలని వ్యవసాయ అధికారి సరిత తెలియజేశారు. ఎంఐడిహెచ్ అండ్ ఆర్‌కెవివి స్కీమ్స్ కింద దానిమ్మ, జామ, మామిడి, చీనీ, డ్రాగన్ ఫ్రూట్, అల్లరి నేరేడు తదితర పంటలకు నూతన పండ్లతోటల విస్తరణ పథకం కింద రాయితీ ఇవ్వబడును, అలాగే విడిపూల సాగు, హైబ్రిడ్ కూరగాయల సాగు, ఫార్మ్ పాండ్స్, ప్లాస్టిక్ మల్చింగ్, తైవాన్‌స్ప్రేయర్లు తదితర పథకాలకు ప్రభుత్వ రాయితీ లభిస్తుందని ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ వివరించారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపండి

**హిందూపురం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**



బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ అనేక పోరాటాల్లో 32 మంది యువకుల ప్రాణత్యాగాలతో తెచ్చుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. మోడి ప్రభుత్వం విభజన హామీలు మరిచి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సరికాదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మికులు, ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులకు చేరుకుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ జిల్లాలోని కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి నాలుగుమార్లు శంకుస్థాపన చేసినా ఆ పరిశ్రమ అమలులోకి రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, నరసింహమూర్తి, తరుణ్, దేవరాజ్, రాజా, తరుణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిసి అభియాన్ పథకంపై అవగాహన సదస్సు

**బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న యు.రామాంజినేయులు

ఘర్ ఘర్‌కె సిసి అభియాన్ పథకంపై బైరవాతిప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతులకు సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి సొసైటీ అధ్యక్షులు యు.రామాంజినేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లె ప్రగతికి రైతుల అభివృద్ధికి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. రైతుల అభివృద్ధికి ధ్యేయంగా తమ సొసైటీ పనిచేస్తుందని ప్రతి ఒక్క సభ్యుడు తమ కెవైసి ఖాతాను ఆధునీకరించుకోవాలని కోరారు. పిఎం కిసాన్ లబ్దిదారుల్లో కెసిసి లేనిచో సత్వరమే కెసిసి ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నాబార్డు ఆదేశాల మేరకు ఈ పథకాన్ని ప్రవేవ పెట్టామని ఏడిసిసి బ్యాంకు కళ్యాణ్‌దుర్గం బ్రాంచ్ మేనేజర్ హనుమంత రాయుడు సూపర్‌వైజర్ పవన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు టీ.రామరెప్ప, ఎంజి.సుమంగళమ్మ, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ

**తాడిమర్రి, నవంబర్ 8 ప్రభాతవార్త**



మద్దెల చెరువులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక స్థానాల్లో ప్రజలు గెలిపిస్తే గ్రామీణ ప్రాంతాలకు మహార్దశ కలుగుతుందని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బాబుగ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాడిమర్రి మండలం మద్దెల చెరువు కొనుకొండ్ల గ్రామాల్లో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్దెల చెరువు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కుటుంబ యజమానులతో మాట్లాడి తెలుగుదేశం ప్రభుత్వం అవసరాన్ని ప్రజలకు వివరించారు. గ్రామంలో ఆయనకు పార్టీ కార్యకర్తలు జానకిరాము, చలపతి, హరినాథ్, రవీంద్రారెడ్డి , గణేష్, రామానాయుడు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. మండల టిడిపి కన్వీనర్ కూచిరాము ఆధ్వర ంలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు పథకాలతో మహిళలకు పెట్టపీట వేసినట్లు ఆయన ప్రకటించారు. ఆత్మకూరు శ్రీనివాసులు, గణేష్ మాట్లాడుతూ.. ఎస్సిలకు, బిసిలకు సముచిత స్థానం కలగాలంటే తెలుగు దేశం ప్రభుత్వం తప్పనిసరిగా రావాలని తెలిపారు. అనంతరం కునుకుంట్ల గ్రామానికి చేరుకున్న పరిటాల శ్రీరామ్‌కి తెలుగుదేశం నాయకులు సతీష్‌రెడ్డి గజమాలతో స్వాగతం పలికి బాణా సంచాలు పేల్చి డప్పులు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, దుర్గా, సాంబ, ఈడిగ భాస్కర్, రామ్మోహన్, రఘు, మోదుగుల కుంట పాపానాయుడు, మరువపల్లి లక్ష్మీనారాయణ, శివపల్లి హరినాథ్, నిడిగల్లు సర్పంచు భూషణ, ధనుంజయ్‌నాయుడు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాలుగా ప్రకటిస్తే సరిపోదు.. తక్షణ చర్యలు చేపట్టాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్**

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

కళ్యాణదుర్గం భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న స్కూటర్ యాత్ర కళ్యాణదుర్గంకు చేరింది. పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం టి సర్కిల్‌లో సభ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్కూటర్ యాత్ర నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా ఏడు రంగాలలో జిల్లా అభివృద్ధి సాధించాల్సిన ప్రణాళిక రూపొందించాం, ప్రధానంగా వ్యవసాయం, నీటి పారుదల, పరిశ్రమలు, ఉపాధి, విద్యా, వైద్యం, సామాజిక తరగతులు, సంక్షేమ పథకాలు ఈ రంగాలలో ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు ద్వారానే ఈ రాష్ట్రం జిల్లా అభివృద్ధి కావడానికి అవకాశ: ఉంది. ఆ రకమైన కృషి గత నాలుగున్నర సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం చేపట్టలేదు. ముఖ్యంగా కళ్యాణదుర్గం మంత్రి నియోజకవర్గ పక్కనే బెలుగుప్ప మండలం కరువు మండలంగా ప్రకటించలేదు. కరువు ప్రాంతాలుగా ప్రకటించిన మండలాల్లో ఇప్పటి వరకు నిర్దిష్ట ప్రణాళిక చర్యలు కూడా ప్రకటించ లేదు. కేవలం కరువు మండలాలుగా ప్రకటిస్తే కరువు నిండదు.. ఈ రోజు జిల్లాలో 31 మండలాలు ఉంటే అందులో 28 మండలాలను కరువు మండలాలుగా ఈ ప్రభుత్వం గుర్తించి ప్రకటన చేసింది. నిన్న ముఖ్యమంత్రి ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యట చేశారు. కానీ కరువు చర్యకు సంబంధించిన ఒక్క చర్య కూడా సహాయ చర్యలు గురించి కూడా మాట్లాడక పోవడం బాధాకరం అన్నారు. ఈ నెల 15న విజయవాడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా రక్షణ బేరి సభను పెట్టబోతున్నాం కావున ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర, బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నాగమణి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, సిపిఎం నాయకులు రఘు, రంగనాథ్, భవిత్, సిద్దప్ప, అశోక్, సిఐటియు నాయకులు నాగరాజు, ఈశ్వర్, కార్తిక్, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యం వాల్మీకుల బలం...బండి

**డి.హిరేహాళ్ నవంబరు 8 ప్రభాతవార్త**



వాల్మీకి విగ్రహంకు పూలమాల వేసి పూజలు నిర్వహించిన బండి

వాల్మీకి సామాజిక వర్గం వారు ఆయా రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే మన బలం, బలగం నిరూపితం అవుతుందని రాయదుర్గ నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పిలుపు నిచ్చారు. ఆయన బుధవారం ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కోశాధికారి పై తోట రఘు, సభ్యులు,



మాట్లాడుతున్న బండి క్రిష్టప్ప

మిత్రులతో కలసి డి.హిరేహాళ్ మండలం తమ్మేపల్లి గ్రామంలోని వాల్మీకి సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన పరివారంతో కలసి మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపన ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ సమాజంలో మనవ సంబంధాలు, బంధాలు, ఆప్యాయతులు, సాంప్రాదాయాలు, నడవడిక లాంటి విధానాలు తెలియజెప్పిన ఆదిపురుషుడి విగ్రహాలను రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వాల్మీకులు ప్రతిష్టంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. వాల్మీకి సోదరులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో మెలిగినప్పుడే మనం కలలుగంటున్న ఎస్టీ పునరుద్దరణ సాధ్యమవుతుందని దీనికోసం ఐక్యంగా నడుం బిగించి ముందుకు సాగుదామని ఆయన తెలిపారు. పార్టీల కుమ్మలాట వీడినప్పుడే అన్ని రాజకీయ పార్టీలు మన సమస్యను గుర్తించి పరిష్కారంవైపు అడుగులేస్తారని ఎస్టీ పునరుద్దరణ సాధన కోసం అన్ని రాజకీ పార్టీల కళ్ళు తెరిపిద్దామని ఐక్యతతో మన బలం నిరూపిద్దామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, మిత్రుడు గాజుల బీమరాజు ఆయన వెంట ఉన్నారు.

# కరవు సహాయక చర్యలకు వినతి

**డి.హిరేహాళ్ నవంబరు 8 ప్రభాతవార్త**



వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకుడు

మండలంలోని అన్నదాతలు వరస కరవులతో అల్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరవు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకుడు మల్లికార్జున వినతి పత్రం ఇచ్చారు. ఆయన బుధవారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామ సచివాలయంలో సచివాల ఉద్యోగికి అందించిన వినతి పత్రంలో రైతులకు రుణమాఫీ, పంట నష్ట కౌలు రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పనులకు 200 రోజులకు కూలీలకు రోజుకు రూ.600లు వేతనం చెల్లించాలని ఈ సమాచారం సచివాలయాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారంకు కృషి చేయాలని ఆయన వినతిలో కోరారు.

# అసాంఘీక కార్యకలాపాల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించండి : మాధవరెడ్డి

**మడకశిర టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

మడకశిర సర్కిల్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాల నిర్మూలన పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని ఐదు మండలాల ఎస్ఐలకు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలియజేశారు. బుధవారం మడకశిర సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సిఐ సురేష్‌బాబు, పెనుకొండ డిఎస్పీ హుస్సేన్ పీర, మడకశిర, గుడిబండ, అమరాపురం, రొళ్ల, అగళి మండలాలకు చెందిన సబ్ ఇన్స్‌పెక్టర్లతో, ప్రత్యేక సమావేశం నిర్వహించి గత కొంత కాలంగా ఆయన స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు ఎన్ని కేసులు ఉన్నాయి, అందుకు సంబంధించిన ముద్దాయిలు ఎంతమంది అరెస్టు అయినారు, ఆ కేసు యొక్క పూర్వపరాలు ఎంత వరకు వచ్చాయి, అందులో నింధితులకు శిక్షలు పడ్డాయా లేదా అన్నది గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను అందుకు సంబంధించిన ముద్దాయిలని సైతం అరెస్టు చేసి వాటిని చేదించే విధంగా చూడాలని తెలియజేశారు. మడకశిర నియోజకవర్గ మొత్తం సరిహద్దు కర్ణాటక ప్రాంతానికి చేరేరువగా ఉందని దీని మూలంగా అసాంఘీక కార్యకలాపాలు మట్కా, పేకాట, ఇతర అసాంఘీక కార్యకలాపాలతోపాటు కర్ణాటక మద్యం సైతం అధికంగా వచ్చే అవకాశం ఉందని కావున గ్రామాలలో ప్రత్యేకంగా నిఘా ఉంచి వీటిని అరికట్టడంతోపాటు వీటిని ప్రోత్సహించే వారిని కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని తెలియజేశారు. గ్రామాలలో పోలీసులు, ప్రజల మధ్య సమన్వయం చేసుకుని ఆ ప్రాంతాలలో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా సమాచారాన్ని సేకరిస్తూ వాటి నివారణకు చర్యలు చూపాలన్నారు. మండల కేంద్రాలలో గ్రామాల్లో సైతం పోలీసులు పర్యటిస్తూ ప్రజలను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చైతన్య పరచడంతోపాటు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణా శాతం జరిగే అవకాశం అధజకంగా ఉంటుంది. వాహనాల తనిఖీ సైతం నిర్వహిస్తూ అనుమతి లేని వాహనాలు తిరుగుతుంటే అలాగే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాటిని అరికట్టాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్సైలో లోకేష్, లావణ్య, ముని ప్రతాప్, వెంకటేష్, ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

04ATP08_04ATP08.qxd 08-11-2023 PM 11:13 Page 1



# ఎంపీపీ పదవి కోసం వైసీపీలో బగ్గుమన్న వర్గ విభేదాలు

బుక్కరాయసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో బుదవారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి హాజరైనారు. ఈ తరణంలో బుక్కరాయసముద్రం 1వ ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి ఎంపీపీ పదవి మీరు చెప్పిన విదంగా రెండు సంవత్సరాలు పూర్తి అయి రెండు నెలలు కావస్తున్న నాకు ఎంపీపీ పదవి ఇవ్వలేదని సర్వసభ్య సమావేశంలో నేల పై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ ఎన్నికల సమయంలో మెదట ఎంపీపీ పదవి చేపట్టేవారికి 2 సంవత్సరాలు, ఆ తరు వాత చేపట్టేవారికి 3 సంవత్సరాలని వైసిపి అదిష్టానం నిర్ణయిం చింది. మెదట ఎంపీపీ పదవి చేపట్టిన సునీత వారి పదవి కాలం రెండు సంవ త్సరాలు పూర్తి అయ్యి రెండు నెలలు కావస్తున్న ఎంపీపీ పదవికి రాజీనామ చేయ లేదు, కాలవ వెంకటలక్ష్మి కి ఎంపీపీ పదవి కేటాయించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి చొరవ తీసుకొని త్వార లోనే మీ సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమిం చుకున్నారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశం ఎంపీ పీ సునీత అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ మండలోవి విద శాఖల పరిదిలో చేపటి ్టన అభివృద్ది పనులపై సంబందిత అదికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ నీలం భా స్కర్, ఎంపీడిఓ తేజోత్స్న, వైస్ ఎంపీపీ



నేల పై కూర్చుని నిరసన తెలుపుతున్న ఎంపీటీసి వెంకటలక్ష్మి,

రామ్‌గో పాల్, విజయలక్ష్మి, ఎంపీటీసీలు కా వల వెంకటలక్ష్మి, శివా రెడ్డి, వ్యవసాయశాఖ అదికారి శ్యామ్ సుందర్‌రెడ్డి, వివిద శాఖల అదికా రు లు, మండల ప్రజాప్రతి నిదులు, వైసీపీ నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను మండల స్థాయిలోనే పరిష్కరించాలి

నార్పల రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో ఆర్డీఓ గంధ్రి వెంకటేష్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన గ్రీవెన్స్‌లో మండల సర్పంచు మన్నిల సుప్రియ, జెడ్‌పి వైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ పలు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా నార్పల మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు ఎలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంలో జిల్లా, మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇప్పటికే పలు మండలాల్లో ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిందని, జిల్లాలో వున్న అన్ని మండలాల్లోనూ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని వెటర్నరీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అవసరమైతే వెటర్నరీ ఆసుపత్రి కోసం పక్కనే వున్న ఆర్‌బికెని వాడుకోవాలని బుక్కరాయసముద్రం ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి రత్నకుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఓ దివాకర్, వెటర్నరీ డాక్టర్ గోవిందరాజులు, పంచాయతీ సెక్రటరీ అశ్వర్థనాయుడు, ఏఎస్‌ఐలు ఈశ్వరయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నాటు తుపాకీ కలిగిన ఇద్దరు అరెస్టు

అనంతపురం, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

అప్పులు తీర్చకుండా బెదిరించడానికి, సులువుగా డబ్బు సంపాదించడానికి అక్రమంగా నాటు తుపాకీతో బెదిరిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఉప్పరపల్లికి చెందిన పెన్నో బులేసు, మైనార్టీ కాలనీకి చెందిన ఇ.కన్నయ్యలు స్నేహితులు. వీరు తాగు డుకు బానిసయ్యారు. పెన్నోబులేసులుకు సుమారు రూ.30 లక్షలు అప్పులు ఉన్నాయి. ఇందులో వరుసకు మామయిన ఉప్పరపల్లికి చెందిన రాంభూపాల్ వద్ద రూ.1.50 లక్షపైన అప్పు ఉంది. ఇ.కన్నయ్యకు కూడా అప్పులున్నాయి. ఆ అప్పులు తీర్చలేక నాలుగు నెలల నుంచి అక్రమంగా కర్నాటక మద్యం తెచ్చి ఉప్పరపల్లి, చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. తుపాకీ ఉంటే డబ్బుఉండే వాళ్లని బెదిరించి సులభంగా సంపాదించవచ్చునని భావించారు. తెలిసిన వారి వద్ద నాటు తుపాకీ ఉందని, దానిని తీసుకొచ్చి ఇక్కడ బెదిరింపులకు పాల్పడఉుతూ బలవంతపు వసూళ్లకు పాల్పడవచ్చునని అనుకున్నారు. ఉప్పరపల్లి రాంభూపాల్‌ను తుపాకీతో బెదిరించాలని పథకం పన్నారు. అనుకు న్నట్టుగానే తుపాకీ తీసు కొచ్చి పలు గ్రామాలలో ఇటు కలబట్టిలో ఉండే గుడిసెలో దాచి ఉంచారు. ఎస్పీకి వచ్చిన పక్కా సమాచారంతో డీఎస్పీ బి.వి.శివారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ జాకీర్ హుసేన్, ఇటుకల పల్లి ఎస్ఐ రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో ఇటుకలపల్ల బట్టి వద్ద ఉన్న గుడిసెలో సోదాలు నిర్వహించారు. ఒక నాటు




స్వాధీనం చేసుకున్న నాటు తుపాకీని చూపుతున్న ఎస్పీ అన్బురాజన్

తుపాకీ, 60 కర్నాటక టెట్రా ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇంకొక నిందితుడు అరెస్టు కావాల్సి ఉంది. జిల్లాలో ఎక్కడైన బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడినా, అక్రమంగా మరణాయుధాలు కలిగి ఉన్నా తమకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## సీఎం సభకు హాజరైన అన్నదాతలకు ధన్యవాదాలు
### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి డా.వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టపర్తిలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన ప్రతి అన్నదాతకు ప్రత్యేక ధన్యవాదాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అందులో భాగంగా ప్రతి అన్నదాతకు రైతు భరోసా పథకం కింద మూడు విడతల్లో ఏడాదికి 13500 రూపాయలు అందజేస్తున్నామన్నారు. రైతుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. ఈ ఏడాది జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, తక్కిన మండలా లను కూడా కరువు మండలా లుగా ప్రకటించాలని జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరూ ముఖ్యమంత్రి దృష్టిటకి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

## క్రీడలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్.పి వి.సిద్దారెడ్డి తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీ అంతర్ డిగ్రీ కళాశాలల క్రీడా పోటీలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ. . క్రీడలు మానసిక రుగ్మతలను తొలగించి వికా సాన్ని పెంపొంది స్తాయన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. నముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా అభివృద్ధికి పాటుపడుతూ కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత, యూనివర్సిటీ బోర్డు మెంబర్లు టోర్నమెంట్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

## డీఎస్పీలతో కేసులపై సమీక్షా సమావేశం



డీఎస్పీలతో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

పలు కేసులపై అనంతపురం జిల్లాలోని డీఎస్పీ లతో బుధవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సమీక్షా సమూ వేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చీటింగ్ కేసుల పెండెన్సీని తగ్గిం చాలన్నారు. దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీటు వేసి కోర్టులో నంబర్లు తతీసుకోవాలన్నారు. రౌడీషీటరఉ్లు, నిందితుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికలలో నమోదైన కేసుల్లో ఏవైన పూర్తికాకుండా ఉంటే వెంటనే దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. సిఐలకు, ఎస్ఐలకు ఆదేశాలను చేరవేయాలని, పక్కాగా అమలు పరిచి త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. ఈ సమూవేశంలో డీఎస్పీలు సిఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలి ప్రచార కార్యక్రమం

కూడేరు, నవంబర్ 8 ప్రభాతవార్త

ఉరవకొండ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాలు మేరకు కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ సచివాలయంలో నేడు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభం అగును మండల ఎంపిపి, జడ్పిటిసి, వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు వైస్ ఎంపిపిలు జేసీస్ కన్వీనర్ సింగల్ విండో చైర్మన్, అగ్రిబోర్డ్ చైర్మన్, సర్పంచులు, ఎంపిటిసిలు సచివాలయం కన్వినర్లు వాలెంటీర్స్ వార్డు మెంబర్స్ గృహ సారథులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి కుటుంబ సభ్యులు అందరూ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అలాగే ప్రతి సచివాలయ పరిధిలోని జెండా ఆవిష్కరణ కట్టను ముమ్మరంగా పనులను వేగవంతం చేయడం జరిగింది.

# త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం
## - సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం - మంత్రి ఉషాశ్రీ చరణ్

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ప్రతిపాదనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించడంపై కళ్యాణదుర్గంలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రస్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కళ్యాణదుర్గం జర్నలిస్టులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, మంత్రి ఉషాశ్రీ చరణ్ సన్మానించారు. ఈసందర్భంగా ఏపి యూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చేందుకు నిర్ణయం తీసుకో వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే పొ రుగు రాష్ట్రాలలో మాదిరి సీని యర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు కృ షి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ప్రాంత ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

# అయ్యా.. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి గారూ...
## ఉద్యోగుల వేతనాల చెల్లింపుల్లో కాలయాపన చర్యలుగా జాప్యం తగునా... - ఏపి వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కె.కలందర్

గుంతకల్లు, నవంబర్ 08 ప్రభాతవార్త

ఓవైపు కుటుంబ సమస్యలతో మరోవైపు ఆర్థిక పరిస్థితులతో బ్యాంకులలో చేసిన రుణాలపై వడ్డీలుగా అదనపు భారం ఇబ్బందులతో సతమతమౌతున్న తీరులో రాష్ట్రంలోని వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల వేతనాల చెల్లింపుల చర్యలలో కాలయాపనగా తీవ్రజాప్యం జరుగుతుండటం పట్ల ప్రభుత్వం స్పందించాలని ఎపి ఇరిగేషన్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, పబ్లిక్ హెల్త్, పంచాయితీరాజ్, మున్సిపల్ వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయిస్ స్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.కలందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు... గత కొంతకాలంగా ఉద్యోగులకు సంబంధించి ఆయా శాఖలకు ప్రతి నెల వేతనాల చెల్లింపులు 1వ తేదీ తమ వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్న తీరుకు భిన్నంగా ప్రస్తుతం 8 రోజులుగా జాప్యం చేస్తూ రాష్ట్ర ఆర్థికశాఖ వ్యవహరిస్తూన్న పాలనాతీరు భాధాకరంగా ఉందన్నారు. అందులోను రాష్ట్రంలో వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల వేతనాల చెల్లింపు చర్యలలో భాగంగా వారి వారి బ్యాంకు రుణాలపై అదనపు వడ్డీల వసూళ్లతో వారి జీవన ఆర్థిక విధానాలకు భంగకరంగా కుటుంబంకు భారమౌతున్న రీతిన తీవ్ర జాప్యం జరుగుతుండటంను తమ కమిటీ బృందం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో సకాలంలో వేతనాలు చెల్లించు విధానాల చట్ట నిభంధనలకు స్వస్తి పలుకుతూ ప్రస్తుతం పరిస్థితులలో కాలయాపనగా తీవ్రజాప్యం చేస్తున్న తీరు ఉద్యోగుల పట్ల కక్ష్యసాధింపు ధోరణిలో ఉంద న్నారు. అయ్యా.. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్య దర్శి గారూ.. ఉద్యోగులు వేతనాలపై వారి కుటుం బాలు ఆధారపడిన విషయం వాస్తవం కా దా అని, ఇలా వేతనాల చెల్లింపులలో జాప్యం మీ వంటి అధికారులకు తగునా అని ప్రశ్నిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వారి వేతనాలు సకాలంలో అందక కుటుంబ పోషణలో ఆర్థిక ంగా ఇబ్బందులకు గురికావడమే కాకుండా కుటుంబ అవసరాల ఖర్చుల నిమిత్తం, బ్యాంకులకు ఇఎంఐ చెల్లించాల్సిన అంశాలు సమస్యాత్మ కంగా మారుతున్న విషయాలను గుర్తించాలన్నారు. వేతనాల చెల్లింపులలో నిర్లక్ష్యం కు గురిచేస్తే ఉద్యోగులు తమ హక్కులను కాపాడుకునేందుకు నిరసన కార్యక్ర మాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తక్షణం వేతనాల చెల్లింపు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



కె.కలందర్

# సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని రావులుడికి, మేడిమాకులపల్లి గ్రామ సచివాలయాలను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాలయాల పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించి ప్రభుత్వ పథకాల బ్రోచర్లను ప్రజలకు అందచేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆయా సచివాలయాల పరిధిలోని రావులుడికి, భీమునిపల్లి, మేడిమాకులపల్లి, చింతలచెరువు, తెలికి, కోనాపు రం గ్రామాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, నవంబర్ 8, ప్రభాతవార్త : మండలంలోని పలు కార్యక్రమాల్లో పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బుధవారం పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు ఆలంవలి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తంగేడుకుంటకు చెందిన వార్డు మెంబర్ నాగభూషణం అనారోగ్యంతో భాదుపడుతుండగా అతన్ని పరామర్శించి కొంత మేర ఆర్థిక సాయం అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పల్లె వెంట మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, టిడిపి నాయకులు గంటా శ్రీనివాసులు, తుమ్మల మహబూబ్‌బాష, మండోజి ఆరీఫ్‌ఖాన్, సాదీ నాగరాజు, చికెన్ షాను, కుమార్, అబ్లు, పీట్ల సుధాకర్, బిళ్లూరు శ్రీనివాసులు, అంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, డ్రిప్పు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పల్లె

# కనకదాసు విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే
## - రైతు కుటుంబాల్లో ఆనందం నింపిన రైతు భరోసా నగదు

ఆత్మకూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కనకదాసు విగ్రహ ప్రతిష్ఠకు మంగళవారం రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి భూమిపూజ చేశారు. విగ్రహ ప్రతిష్ఠ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్‌పి చైర్మెన్ బోయ గిరిజమ్మ, మాజీ జడ్జి బీసీ అధ్యయన కమిటీ మెంబర్ కురుబ క్రిష్టప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల కుటుంబాల్లో రైతు భరోసా నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేసి ఆనందం నింపారని పేర్కొన్నారు. రైతులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేక్ కట చేసి ఆనందం వ్యక్తంచేశారు. రైతు కుటుంబాల్లో మందుగానే దీపావళీ పండుగ వచ్చిందని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేర్కో న్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమలత, మండల కన్వీనర్ నరసిం హులు, మండల యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, వైఎస్ఆర్ నాయకులు చంద్రారెడ్డి, పంపనూరు సర్పంచ్ ఎర్రి స్వామి, మాజీ సర్పంచ్ పార్వతమ్మ, వెంకట రాము డు, తదితులు పాల్గొన్నారు.



కనకదాసు విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

# సంగమేశ్వరస్వామిను దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్
## - ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే, తీర్థ ప్రసాదాలు అందించిన అర్చకులు

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని కూడేరు మండల కేంద్రంలోగల ప్రసిద్ధ సంగమేశ్వ రస్వామి (జోడు లింగాలు) ఆలయాన్ని బుధవారం ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ సందర్శించారు. ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే స్వామి సంగమేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు శ్రీధర్‌చౌదరి, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.



సంగమేశ్వరస్వామిను దర్శించుకొంటున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్